
సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

w. suryaa.com

శుక్రవారం 7 మార్చి 2025

suryachitramagazine@gmail.com







# పైరసీ ఫైట్ ఎవరిబాధ వారిదే

టాలీవుడ్ ఇండస్ట్రీని వేధిస్తున్న సమస్యలలో పైరసీ ఒకటి. భారీ బడ్జెట్ సినిమాలు రికార్డ్ స్థాయిలో కలెక్షన్లను సాధిస్తున్నా పైరసీ వల్ల పెద్ద సినిమాలు తీవ్రస్థాయిలో నష్టపోతున్నాయి. ఇలాంటి సమయంలో కోట్ల రెమ్యూనరేషన్? తీసుకునే హీరోలు, కథానాయికలు మాత్రం పైరసీ అంటేనే ఏదో చాలా లైట్?గా తీసుకుంటున్నారు. అది తమ సమస్య కాదన్నట్టే వ్యవహరిస్తున్నారు. అదంతా నిర్మాతల వేదన అంటూ వదిలేస్తున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు పైరసీకి వ్యతిరేకంగా పోరాడలేరా అనే ప్రశ్నలు సైతం ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, టాలీవుడ్ స్టార్స్ తలచుకుంటే కొన్ని పైరసీ సైట్లను బ్యాన్ చేయించడం కష్టమేం కాదు. ఇతర ఇండస్ట్రీలతో పోలిస్తే టాలీవుడ్ ఇండస్ట్రీకే ఈ పరిస్థితి ఏర్పడిందని కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. ఇండస్ట్రీలో ఒకరో ఇద్దరో పోరాడితే ఈ సమస్య పరిష్కారం కాదు. అందరూ కలిసికట్టుగా పోరాడితే మాత్రమే సమస్య పరిష్కారమవుతుంది... అంటూ నిర్మాతలు చెప్తున్నా.. అదంతా తమకెందుకులే అన్నట్టే ఉంటున్నారు. మారుతున్న టెక్నాలజీ వల్ల అద్భుతమైన క్వాలిటీతో పైరసీ సైట్లలో ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాలు దర్శనమిస్తున్నాయి. తాజాగా ఈ వ్యవహారంపై ప్రముఖ నిర్మాత దిల్? రాజు చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్? టాపిక్?గా మారాయి. అసలు నిర్మాతల సమస్యలను హీరోలు పట్టించుకోవడం లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. అంతేకాదు.. దీనిపై అంతా కూర్చుండి చర్చించాలంటూ ఓ ప్రతిపాదన కూడా పెట్టారు.



# పైరసీ ఫైట్ ఎవరిబాధ వారిదే

### సినిమా.. బయటకే

ఓటీటీలలో రిలీజ్ కావడానికి ముందే ఫుల్ క్లారిటీతో సినిమాలు అందుబాటులోకి వస్తున్నాయి. నిజానికి, ఇప్పుడు టాలీవుడ్ స్టార్స్ భారీ స్థాయిలో రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలకు క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్, పాపులారిటీ అంతకంతకూ పెరుగుతుండటంతో రెమ్యూనరేషన్? కూడా అంతేస్థాయిలో పెంచుతున్నారు. ఇంత చేసి.. కోట్లు పెట్టినా పైరసీ మాత్రం ఎక్కడా ఆగడం లేదు. నిజానికి, పైరసీని అడ్డుకోవడం కొంత తేలికే. వాటి సర్వర్లు ఎక్కడ ఉన్నా ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో ఈ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. టాలీవుడ్ ఇండస్ట్రీ రేంజ్ మరింత పెరగాలంటే మాత్రం టాలీవుడ్ స్టార్స్ కలిసికట్టుగా ముందడుగులు వేయాల్సిన అవసరం అయితే ఉంది. టాలీవుడ్ స్టార్ హీరోలు పైరసీ సినిమాలకు వ్యతిరేకంగా ఉద్యమించకపోతే భవిష్యత్తులో నష్టపోక తప్పదు. టాలీవుడ్ ఇండస్ట్రీ ప్రతి సంవత్సరం పైరసీ వల్ల వేల కోట్ల రూపాయలు నష్టపోతుండటం గమనార్హం. దర్శక, నిర్మాతలకు సైతం ఈ విషయాలు తెలుసు. కొందరు నిర్మాతలు తమ సినిమాలు పైరసీ కాకుండా డబ్బులు చెల్లించిన సందర్భాలు సైతం ఉన్నాయి. కానీ, దీనిపై హీరోలు కలిసిరాకపోవడమే ఆందోళన కల్గిస్తున్నది.

### భయం భయమే..!

సినిమా ఇండస్ట్రీలో ఇప్పుడు అందరూ భయపడుతుంది ఒకే ఒక్కదానికి గురించి.. అదే పైరసీ భూతం.. దీనిపై ప్రభుత్వ పరంగా ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఇదిమాత్రం రోజు రోజుకు విస్తరించుతుందే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. సినిమా ప్రీమియర్ షో వేసిన కొద్ది గంటల్లోనే నెట్‌లో ప్రత్యక్షమై తున్న రోజులు ఇవి. సోషల్ మీడియాలో ఎంత వెగంగా విస్తరిస్తూ ఇలాంటి పైరసీలు కూడ అలాగే విస్తరిస్తున్నాయి. ఒక్క సినిమా కోసం అహోరాత్రిళు దర్శక నిర్మాతలు ఎంతో కష్టపడి, కోట్లకు కోట్టు ఖర్చు పెట్టి సినిమాలను రూపొంది స్తుంటే అక్రమార్కులు మాత్రం వారికి తీరని నష్టాలను మిగులు స్తున్నారు. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'అత్తారింటికి దారేది' సినిమా విడుదల కాక ముందే పైరసీ వచ్చిన విషయం తెలిసిందే. ఈ వివాదం అప్పట్లో టాలీవుడ్‌లో దుమారం రేపింది. ఇక సినిమా విడుదలకు ముందే సగం సినిమా మొత్తం నెట్‌లో హల్ చల్ చేసింది. సోషల్ మీడియా వల్ల బాహుబలికి ఎంత హైప్ వచ్చిందో మీ అందరికి తెలియంది. పైరసీ పిసాచిని తరిమి కొట్టమని ఇండస్ట్రీ పెద్దలు అంత ప్రెస్ మీట్ పెట్టి గగ్గోలు పెట్టినా ఎంతమాత్రం వాటిని అరికట్టలేక పోతున్నారు. కోట్లు ఖర్చు పెట్టిన బాహుబలి చిత్రం సైతం పైరసీ రక్కసికి బలైంది. అంతేకాకుండా అప్పట్లో రుద్రమదేవి సినిమా విడుదలైన మొదటి రోజే పైరసీకి గురైంది. పైరసీ జరిగినట్టు ఆ చిత్ర దర్శకుడు గుణ శేఖర్ ఫిర్యాదు చేయడంతో నిందితులను సిసిఎస్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు కంప్యూటర్లు, పలు పైరసీ సీడీలతోపాటు అందుకు ఉపయోగిస్తున్న పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సినిమా విడుదలైన ఫస్ట్ రోజే సీడీలు ఇలా మార్కెట్లోకి వచ్చేస్తే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సినిమాలు తీసిన నిర్మాతలు, కోట్ల రూపాయ లకు సినిమాను కొన్ని బయ్యర్లు ఏమైపోవాలన్న ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి.

### అది ఎవరి బాధ్యత..?

ఇప్పుడు పైరసీ వల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని దిల్? రాజు అక్కసు

మిగతా 3వ పేజీలో...

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 మార్చి 2025


2వ.. పేజీ తరువాయి

వెళ్లగక్కారు. ఇదే సమయంలో హీరోల వ్యవహారంపై సైతం ఆయన మనస్సులో మాట బయటపెట్టారు. హీరోలు.. ప్రొడ్యూసర్ నష్టపోతే మాకేంటనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. అంటే.. నిజానికి ఇది కేవలం ఒక రాజు ఆవేదన కాదు.. చాలా మంది నిర్మాతలదీ అదే పరిస్థితి. ఎందుకంటే కోట్లు పెట్టిన సినిమా తీస్తే.. అది పది రూపాయల ఖర్చుతో గంటల్లోనే బయటకు వస్తుంది. దీంతో ప్రేక్షకులు ఏదో మార్కెట్?లోకి వచ్చింది చూసి.. అక్కడితే సంతృప్తి చెందుతున్నారు. ఈ పైరసీపై నిర్మాతలు ఎంత మొత్తుకున్నా.. అది ఇండస్ట్రీ దాటి రావడం లేదు. అటు హీరోలు మాత్రం ఒక సినిమా తీసి.. ఆ తర్వాత డేట్స్ ప్రకారం మరో ప్రాజెక్టులోకి వెళ్తున్నారు. అప్పుడు నిర్మాతలు ఎంత మొత్తుకున్నా.. హీరోలు పట్టించుకోలేదు. ఇప్పటి వరకు పైరసీపై మాట్లాడిన హీరో ఒక్కరూ లేరంటే అతిశయోక్తి కాదు. ఈ లెక్కన నిర్మాత కష్టాలు నిర్మాతలే అనే తీరుతో హీరోలు, ఆర్టిస్టులు ఉంటున్నారు. అంతకు ముందే రెమ్యూనరేషన్లు పూర్తిగా ముట్టజెప్పడంతో.. విడుదలైన సినిమా థియేటర్?లో ఉన్నా.. పైరసీగా మారి జేబులోని సెల్?ఫోన్లలోఉన్నా.. హీరోలకు పట్టింపులేదు.

## మారాల్సిందే



నిజానికి, పైరసీ భూతం ఇండస్ట్రీకి పెను శాపం. దీన్ని ఇండస్ట్రీ మొత్తం కలిసికట్టుగా అడ్డుకుంటేనే ఒకింత ప్రయోజనం. ఎందుకంటే కోట్లు పెట్టి సినిమాలు తీసిన నిర్మాతలను ఆ తర్వాత వదిలేస్తే.. ఇండస్ట్రీకి వచ్చే కాలంలో ఇబ్బందులు తప్పవు. పైరసీని అడ్డుకోవడం కూడా పెద్దగా ఇబ్బందేమీ కాదు అనేది సైబర్? ఆన్సర్?. గతంలో రుద్రమదేవి సినిమాను పైరసీ చేసిన టీంను గుణశేఖర్? టీం ఫర్?పెక్ట్?గా పట్టుకుంది. ఇలా కొన్ని టీంలను రంగంలోకి దింపితే.. పైరసీగాళ్లు దొరికిపోతారు. వాళ్లకు శిక్ష పడేవరకూ దర్శక, నిర్మాతలు, హీరోలు, ఆర్టిస్టులు కలిసికట్టుగా పోరాటం చేస్తేనే ఫలితం ఉంటుంది. అందుకే నిర్మాతల వైపు నుంచి కూడా కొంత ఆలోచిస్తే.. ఇండస్ట్రీకి మంచిది.

## పైరసీ వల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని వెల్లడి

ప్రొడ్యూసర్ నష్టపోతే మాకేంటనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణ
హీరోలు, ఆర్టిస్టులు మరో ప్రాజెక్టులో బిజీగా ఉంటున్నారని వివరణ

సినిమా పైరసీకి గురైతే నిర్మాత తీవ్రంగా నష్టపోతుండగా.. హీరోలు, ఇతర ఆర్టిస్టులు మాత్రం తమకేమిటన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రముఖ నిర్మాత దిల్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ధోరణి సరికాదని అభిప్రాయపడ్డారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ సందర్భంగా దిల్ రాజు బుధవారం మీడియాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీని పైరసీ సమస్య తీవ్రంగా వేధిస్తోందని చెప్పారు. సినిమా పైరసీకి గురైతే నిర్మాత మాత్రమే నష్టపోతున్నాడని, హీరోలు సేఫ్ గా ఉంటున్నారని విమర్శించారు.
నిర్మాత కష్టాన్ని పట్టించుకోకుండా తదుపరి ప్రాజెక్టులో బిజీగా మారిపోతున్నారని అన్నారు. నిర్మాత నష్టపోతే మాకేంటనే ధోరణి సరికాదని, తమ వరకు వస్తే కానీ నొప్పి తెలియదని అన్నారు. త్వరలోనే ఈ విషయంపైనా మీటింగ్ పెట్టుకుంటామని నిర్మాత దిల్‌రాజు చెప్పారు. నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్ గానే కాకుండా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) చైర్మన్?గా పైరసీపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంపై దృష్టిసారించినట్లు దిల్‌రాజు వెల్లడించారు. ఈ విషయంపై ప్రభుత్వానికి త్వరలో లేఖ రాయనున్నట్లు దిల్ రాజు వివరించారు.

'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్ అభిమానులు, వెంకటేష్ అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్‌ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి' అన్నారు నిర్మాత దిల్ రాజు.
విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.
నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్ కి సంబధించి అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఓటీటీలో వుంది. జనం చుసేశారు. అయినప్పటికీ మళ్ళీ థియేటర్స్‌కి వస్తున్నా రంటే.. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మహేష్ అభిమానులు, వెంకటేష్ అభిమానులు థియేటర్‌కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెం ట్స్‌ని మళ్ళీఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి. ఆంధ్రలో డే వన్ అరవై డెబ్బై శాతం అడ్వాన్స్ బుకింగ్స్ వున్నాయి. ఫ్రైడేకి అవి ఫుల్స్ అయిపోతాయి. సుదర్శన్ 35ఎంఎం సెకండ్ డే కూడా నాలుగు షోలు ఫుల్ అయ్యాయి. రీరిలీజ్ హ్యాపీనెస్ ఈ సినిమా ద్వారా కనిపిస్తోంది. నేనూ వెళ్లి మార్చి 7న సుదర్శన్ 35ఎంఎం లో మార్నింగ్ ఎనిమిది గంట షో చూస్తాను. మళ్ళీ 12 ఏళ్ల తర్వాత ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని అనిపిస్తోంది. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇద్దరు బ్రదర్స్ వస్తున్నారు కాబట్టి అందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి.. థాంక్ యూ'అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల అడిగిన ప్రశ్నలకు నిర్మాత దిల్ రాజు సమాధానాలు ఇచ్చారు.

### దిల్ రాజు గారు.. 12 ఏళ్ల క్రితం ఈ కాంబినేషన్ సెట్ చేయడానికి ఎంత కష్టపడ్డారు ?

రామారావు దగ్గర నుంచి చిరంజీవి వరకూ అందరు హీరోలు మల్టీ స్టార్ సినిమాలు చేస్తూ వచ్చారు. తర్వాత ఎందుకుకో మారుతూ వచ్చింది. ఒకరోజు డైరెక్టర్ శ్రీకాంత్ ఈ ఐడియా చెప్పారు. మొదట వెంకటేష్‌ని తర్వాత మహేష్‌ని అప్రోచ్ అయ్యాం. ఇద్దరూ కథ విని ఓకే అన్నారు. మేము అనుకున్న కథని స్క్రీన్ పై తీసుకురావడానికి చాలా కష్టపడ్డాం. దాదాపు వన్ ఇయర్ షూట్ చేశాం.
-మహేష్, వెంకటేష్ ఈ సినిమా కోసం చాలా టైం స్పెండ్ చేశారు. చాలా హోమ్ వర్క్ చేసుకున్నారు. అందుకే సినిమా నేచురల్ గా కనిపిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంత అద్భుతంగా వచ్చింది కాబట్టే ఈ రోజు రీరిలీజ్ కి కూడా ఇంత వాల్యూ.

### సీక్వెల్ ప్లాన్ చేసే ఆలోచన లేదా?

ఈ సినిమా సీక్వెల్ ఎలా చేయొచ్చు ? అనే మంచి ఐడియా ఎవరు చెప్పినా నేను రెడీ. రీరిలీజ్ రోజు మళ్ళీ చూడండి. మంచి ఐడియాతో రండి(నవ్వుతూ).

### రీరిలీజ్ బజ్ ఎలా వుంది ?

అప్పుడే పది థియేటర్స్ ఫుల్ అయ్యాయి. ఫ్యాన్స్‌తో పాటు ప్యామిలీ ఆడియన్స్ టికెట్స్ అడుగుతున్నారు. ఓవర్సీస్‌లో కూడా యాభై శాతం బుకింగ్స్ అయ్యాయి. రన్నింగ్‌లో ఫుల్ అవుతాయి. బిగ్ స్క్రీన్ లో చూస్తే ఆ మ్యాజిక్ వేరుగా వుంటుంది. మంచి సినిమాని మళ్ళీ బిగ్ స్క్రీన్ పై చూడాలనే ఇంట్రస్ట్ అందరికీ వుంది.

ఆడియన్స్ థియేటర్స్‌కి రావడం లేదని భయపడాల్సిన అవసరం లేదు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఓటీటీలోకి వచ్చిన తర్వాత అక్కడా రికార్డ్ స్థాయిలో వాచ్ టైం వస్తోంది. ఆడియన్స్ చాలా క్లారిటీ గా వున్నారు. మంచి సినిమానే చూస్తున్నారు.

### రీరిలీజ్‌లో ఎంత కలెక్షన్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ?

రీరిలీజ్‌కి ప్రేక్షకులు థియేటర్స్ కి వస్తున్నారనే ఆనందం తప్పితే మేము ఏమీ ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు.





సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com

శుక్రవారం 7 మార్చి 2025



ఆమె మల్టీ టాలెంటెడ్ గర్ల్.. పేరు నిఖిత శర్మ. మోటివేషనల్ స్పీకర్‌గా మంచి పేరున్నా ఈ బ్యూటీ యంగ్ వుమన్ అచీవర్స్ అవార్డు 2016, ఎక్సెప్షనల్ వుమన్ ఆఫ్ ఎక్సెలెన్స్ 2019 గెలుచుకుంది. మైక్రో బయాలజిస్టుగా పనిచేస్తూనే, మోడల్ రంగంలో రాణిస్తోంది. ఈ మధ్యే మాల్దీవులకు వెళ్లిన ఈమె.. అక్కడ బికినీలో, హాట్ హాట్ డ్రెసుల్లో అందాలు ఆరబోసింది. క్లీవేజ్ షో చేస్తూ గిలిగింతలు పెట్టింది. ఆ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి కుర్రాళ్లలో హీట్ పెంచేసింది.

అందరికీ నమస్కారం. నా ప్రతి బర్త్ డే కి నావంతు సాయంగా సోషల్ సర్వీస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్ లో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని అనుకున్నాను. ఈ ఆర్ఫనేజ్ లో చాలామంది ఆడబిడ్డలు వున్నారు. ఈ బ్రాంచ్ లో 62 మంది చిన్నారులు వున్నారు. వాళ్ళ కోసం మన తరపున చిన్న సాయం చేయొచ్చు. చాలా మందికి ఈ ఆర్ఫనేజ్ గురించి తెలీదు. సెలబ్రిటీ వస్తే ఆర్ఫనేజ్ కి ఒక గుర్తింపు వస్తుందని ఆశ, దీని గురించి జనాలుకి తెలుస్తుందనే మంచి ఉద్దేశంతో వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. మీడియా సపోర్ట్ వలన ఈ ఆర్ఫనేజ్ గురించి జనాలకు తెలుస్తుంది. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి. గౌతంకి థాంక్ యూ. ఆయన ప్రతిసారి చాలా సపోర్ట్ ఇస్తారు. మాకు సేవ్ శక్తి అనే ఎన్జీవో వుంది. దానికి సపోర్ట్ చేశారు. మీ అందరికీ కుదిరినప్పుడు వచ్చి ఈ చిన్నారులని కలవండి. హెల్ప్ చేయండి. రేపు నా బర్త్ డే. ఈ చిన్నారులతో కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా వంతుగా ఒక డొనేషన్ ఇచ్చాం. ఇది చిన్నదే. అయితే ఈ చిన్న సాయం కూడా వారికి పెద్ద సంతోషాన్ని ఇస్తుంది. అందరూ కలసి ఈ చిన్నారులకు హెల్ప్ చేయండి. థాంక్ యూ'అన్నారు.



# ఎన్టీఆర్ వంటి ఎందరినో తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి

**విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు, గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి. లీలా వంటి ఎంతోమందిని తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన అలనాటి తొలితరం కథానాయకి, నటి, నిర్మాత సి. కృష్ణవేణి (101) 16 ఫిబ్రవరి 2025 ఆదివారం తెల్లవారు ఝామున 4 గంటలకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. వయోభారం వల్ల ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని సిటీన్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అలనాటి తెలుగు చలనచిత్ర నాయకి, నిర్మాత, గాయని, ప్రతిభకల అనేక మందికి తెలుగు తెరకు పరిచయం చేసిన సహృదయం కల చక్కటి నటీమణి శ్రీమతి కృష్ణవేణి.**

(గత వారం తరువాయి)

నాయకిగా మారారు. 'గొల్లభామ' చిత్రంలో కృష్ణవేణి అందచందాలకు ఆ కాలంలో ప్రేక్షకులు నీరాజనం పట్టారు. ఆమె 1936లో అనసూయ, 1937లో తుకారాం, 1938లో కచదేవయాని చిత్రాలలో నటించారు.

మద్రాసు వచ్చిన కృష్ణవేణి మీర్జాపురం రాజా నిర్మించిన భోజకాళిదాసులో రెండవ కథానాయకిగా నటించారు. రాజా వారి పరిచయం వివాహానికి దారితీసింది. 1940లో ఈమె వివాహం నాటి సుప్రసిద్ధ దర్శక, నిర్మాత మీర్జాపురం రాజావారితో జరిగింది. వీరిద్దరి మధ్య వయస్సులో 29 సంవత్సరాల తేడా ఉంది. ఆ రోజుల్లో ఎక్కువ పారితోషికం తీసుకున్న నటి కృష్ణవేణి. 'ధర్మాంగద' అనే చిత్రానికి రూ. 45 వేలు తీసుకున్నారు. ఆమెతో సరిసమానంగా పారితోషికం తీసుకున్న మరో నటీమణి భానుమతి ఈమె నటించిన చివరి చిత్రం 1952లో నిర్మించిన 'సాహసం'. ఇందులో హీరోగా అప్పటి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన కోన ప్రభాకరరావు. ఇంత పేరు ప్రఖ్యాతులున్న కృష్ణవేణి హీరోయిన్‌గానే చిత్ర పరిశ్రమ నుండి విరమించుకున్నారు.

తెలుగు తెరకు ఆణిముత్యం లాంటి ఎన్టీఆర్‌ను పరిచయం చేసిన కృష్ణవేణిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనాఉంది. నటిగా ఉన్న ఆమె నిర్మాతగా మారి 1949లో 'మనదేశం' చిత్రాన్ని కె.ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో నిర్మించాలని తలపెట్టారు. ఆ సమయంలో ప్రకాశరావు 'ద్రోహి' అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అందువల్ల 'మనదేశం' చిత్రానికి దర్శకుడిగా ఎల్వీ ప్రసాద్‌ను ఎంపిక చేశారు. ఈ చిత్రంలో నెగెటివ్ షేడ్ ఉన్న పోలీస్ ఇనిస్పెక్టర్ పాత్ర కోసం నూతన నటుడిని వెతుకుతుంటే ఎల్వీ ప్రసాద్ ఆ పాత్రకోసం ఎన్టీఆర్‌ని తీసుకుని వచ్చారు. అప్పట్లో జానపదాలు, సాంఘిక చిత్రాలు ముమ్మరంగా నిర్మిస్తున్నారు. ఈ తరుణంలో జాతీయోద్యమానికి సంబంధించిన ఇటువంటి చిత్రాన్ని ఎవరు ఆదరిస్తారు? అని కొందరు భయపెట్టారు. అటువంటివి పట్టించు కోకుండా కృష్ణవేణి తన భర్తతో కలిసి కుమార్తె అనురాధ పేరుతో ఎంఆర్ఏ ప్రొడక్షన్స్ ప్రారంభించి నిర్మాతగా మారి 'మనదేశం' చిత్రాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అలా కృష్ణవేణి ద్వారా ఎన్టీఆర్ 'మనదేశం' చిత్రంలో తెలుగు తెరకు పరిచయమాయ్యారు. ఈ విధంగా ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసే అదృష్టాన్ని కృష్ణవేణి దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావుతో అప్పట్లో సంచలనాత్మకమైన చిత్రం 'కీలుగుర్రం'తో పాటు దాదాపు 15 చిత్రాలను నిర్మించారు. 'మనదేశం' చిత్రంలో కృష్ణవేణి హీరోయిన్‌గా నటించగా ఆమె సరసన నాగయ్య, సి.హెచ్. నారాయణరావు ప్రధాన పాత్రలను పోషించారు. ఇలాంటి అనువజ్ఞులైన పెద్ద నటులతో ఎన్టీఆర్ ఎలా నటిస్తారో? అని అప్పట్లో అందరూ అనుకున్నారు. ఆయన ఎటువంటి బెరుకు లేకుండా తన పాత్రకు న్యాయం చేశారు. మహానటుడు ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి పేరు చరిత్రలో నిలిచి పోయింది. 'మనదేశం' చిత్రానికి ఘంటసాల సంగీతం సమకూర్చారు. రేలంగి ఇందులో పోలీస్ వెంకటస్వామి పాత్రలో కనిపించారు. ఇందులోని పాటలు అప్పట్లో జనం నోళ్ళలో విశేషంగా చిందులు వేశాయి. తరువాతి రోజుల్లో దర్శకుడిగా మంచి పేరు సంపాదించిన తాతినేని ప్రకాశరావు ఈ సినిమాలో బిట్ రోల్‌లో కనిపించారు. ఇలా పలు విశేషాలతో రూపొందిన 'మనదేశం' చిత్రం 1949 నవంబర్ 24న విడుదలయింది. ఈ చిత్రానికి ప్రముఖ బెంగాలీ రచయిత శరత్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాసిన 'విప్రదాస్' ఆధారం. ఆ కథకు ఎల్వీ ప్రసాద్ స్క్రీన్ ప్లే రాయగా, సముద్రాల సీనియర్ మాటలు, పాటలు పలికించి ఆకట్టుకున్నారు. నటుడిగా, రాజకీయ నేతగా ఎన్టీఆర్ అందుకోని ఎత్తులు లేవు. అంత గొప్ప వ్యక్తిని తెలుగు తెరకు పరిచయం చేసిన నిర్మాతగా కృష్ణవేణి పేరు తెలుగు సినిమా రంగంలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. కృష్ణవేణి అనేక పురస్కారాలను అందుకు న్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు కృష్ణవేణి చేసిన జీవితకాలపు కృషిగాను 2004లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య పురస్కారాన్ని అందుకున్నారు.



– **షేక్ అబ్దుల్ హకీం జాని,** తెనాలి. 9949429827

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 మార్చి 2025




గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరోయిన్స్‌లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు. ఇలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డవున్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవ్వడంతో పూజహెగ్డే పై గోల్డెన్‌లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు. “రేటు పెంచే ఆలోచనల్లో పూజా హెగ్డే.. డిమాండ్‌ను క్యాష్ చేసుకొనే పనిలో బుట్టబొమ్మ!” అయితే పూజా హెగ్డే హీరోయిన్‌గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్‌గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు. ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగచైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.  ఈ సినిమా తర్వాత అఖిల్‌తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్‌గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్‌గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్స్‌మెంట్‌ని అందించారు.



(గతవారం తరువాయి)

ఇందులో రమారమి 400 మంది కవులను మూడువేలకు పైగా పుటల్లో, వెయ్యేళ్ళ సాహితీ చరిత్రను రూపొందించి నూతనరీతిలో సాహిత్య చరిత్రను ఒక్కచేతిమీదుగా రచించి భావి తరాలకు మార్గదర్గకంగా నిలిచారు. రెడ్డి రాజుల యుగం తరువాత గజపతుల పేర మరో యుగం, నవాబుల యుగం తరువాత ఆరవీటి రాజుల పేర మరో యుగం పెరిగింది. విషయ విస్తృతిని బట్టి నాయక రాజుల యుగం ఒకటికి బదులు రెండు సంపుటాలు వెలువడినాయి. అప్పటికే రచనలో జాప్యం రాసాగింది. అందువల్ల 1966 ఫిబ్రవరి నెలలో రెండూ, మార్చిలో ఒకటి, 1968 ఫిబ్రవరిలో ఇంకొకటిగా నాలుగు సంపుటాలు వెలువడినాయి. ఈ చివరిది కడపటి రాజుల యుగం. ఇక్కడితో ఎమెస్కోవారు ప్రచురణ నిలిపివేశారు. దానితో సమగ్రాంధ్ర సాహిత్యం ప్రచురణ అసమగ్రంగానే మిగిలిపోయింది. ఆరుద్రకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. పలు రకాల అనారోగ్య కారణాలవల్ల తదుపరి భాగాలు నిలిచిపోయాయి. ఇంచుమించు ఇరవయ్యేళ్ళ కాలం గడిచింది. అప్పుడు ప్రజాశక్తి బుక్‌హౌస్ వారు ముందుకు వచ్చి మళ్లీ తొలి సంపుటం మొదలుకొని చివరి సంపుటందాకా ప్రచురించేందుకు ఉద్యమించారు. ఇక్కడ నవ్య సాహిత్యం పేరిట మరొక యుగం పెరిగి జమీందారీ యుగంతో కలుపటంతో మరో సంపుటం పెరిగింది. ఈ రెండవ ప్రచురణ వేళ ప్రతి సంపుటి ఇంచుమించు రెట్టింపుగా పెరిగింది. ఆరుద్ర మళ్లీ మొదటి నుండి తిరుగరాసినంత పనిచేశారు. మార్పులు, చేర్పులు, కూర్పులు, ఉపయోగకరమైన అనుబంధాలు అనేకంగా చేరినాయి. 1985లో ఆరుద్ర షష్టి పూర్తి తెలుగు సాహిత్య లోకంలో ఒక పండుగలా జరిగింది. అనేక పట్టణాల్లో ఆయనను సత్కరించారు. ప్రచురణ సంస్థలు తలా ఒక సంపుటం వెలువరించాయి. మద్రాసు రాణీ శీతల్ హాలులో జరిగిన ఆ సభ ఇప్పటికీ గుర్తు చేసుకునే వారున్నారు.

ఆ తర్వాత కాలంలో ఆరుద్ర ఉద్యమానికి మరింత దగ్గరయ్యారు. కీలకమైన పలు సభలకూ సందర్భాలకూ హాజరవుతూ వచ్చారు. సుందరయ్య కన్ను మూసినపుడు రాత్రి ఫోన్ చేసి మరీ చిన్న కవిత చెప్పి నివాళు లర్పించారు. సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాల మలి ముద్రణ కూడా ఆరుద్ర అప్పగించడం, అందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రజాశక్తి చేయడం యాదృచ్ఛికం కాదు. బొమ్మారెడ్డి, గోళ్ల రాధాకృష్ణమూర్తి పలువురు ఆరుద్రతో ఎక్కువగా సంభాషించేవారు. మేడిపల్లి రవికుమార్ ఆరుద్రకు రాసిపెట్టడంలో సహకరించేవారు. తర్వాత కాలంలో ఆయన సాహిత్య అకాడమీ కోసం ఆరుద్ర జీవితం రాశారు. సమగ్రాంధ్ర సాహిత్యం రచనా విధానంలో ఆరుద్రగా ఇంచుమించుగా ఆద్యంతమూ ఒక పద్ధతి పాటించి మహాపరిశోధకుడుగా ఖ్యాతినార్జించారు. ప్రతి యుగానికి మొదట ఆ యుగానికి పరిమితం చేసుకోబడిన కాలం ఖండంలోని దేశ చరిత్రను వీలయినన్ని అవసరమయినన్ని వివరణలతో మొదటి ప్రకరణంగా రచించారు. ఈ యుగాది ప్రకరణాల్లో కేవలం రాజుల, పరిపాలన విషయమేకాక నాటి ఆర్థిక-సామాజికాంశాలను వివరించటానికి కూడా ఆయన ప్రయత్నించారు. ఈ నూతన ప్రచురణలో యుగాల- సంపుటాల తీరు ఇలా ఉంది. మొదటి సంపుటం ఆదిమ- చాళుక్య యుగాలు, రెండవది కాకతీయ యుగం, మూడవ దానిలో పద్మనాయక - రెడ్డి రాజుల యుగాలు, నాలుగవ దానిలో గజపతుల- తొలిరాయల యుగాలు కలిసినాయి. అయిదవ

**సుందరయ్య కన్ను మూసినపుడు రాత్రి ఫోన్ చేసి మరీ చిన్న కవిత చెప్పి నివాళులర్పించారు. సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాల మలి ముద్రణ కూడా ఆరుద్ర అప్పగించడం, అందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రజాశక్తి చేయడం యాదృచ్ఛికం కాదు. బొమ్మారెడ్డి, గోళ్ల రాధాకృష్ణమూర్తి పలువురు ఆరుద్రతో ఎక్కువగా సంభాషించేవారు. మేడిపల్లి రవికుమార్ ఆరుద్రకు రాసిపెట్టడంలో సహకరించేవారు. తర్వాత కాలంలో ఆయన సాహిత్య అకాడమీ కోసం ఆరుద్ర జీవితం రాశారు.**

సంపుటం మలిరాయల యుగం, ఆరవదానిలో నవాబుల- ఆరవీటి రాజుల యుగాలు, ఏడవది నాయక రాజుల యుగం, ఎనిమిదవది కడపటి రాజుల యుగం, కుంఫిణీ యుగం, రెండు భాగాలుగా తొమ్మిది, పది సంపుటాలు, జమీందారీ- నవ్య సాహిత్య యుగాలు, రెండు భాగాలుగా పదకొండు పన్నెండు సంపుటాలు. చివరిది పదమూడోది అయిన సంపుటం ఆధునిక అభ్యుదయ యుగం. ఇదీ ఆరుద్ర ఆశయమయిన 'సమగ్రాంధ్ర సాహిత్యం' సమగ్రత.

ఇందులో తెలుగు సాహిత్యాన్ని ఆరుద్ర విభజించిన విధం ఇలా ఉంది.

పూర్వ యుగము, చాళుక్య చోళ కాలము (800-1200), కాకతీయుల కాలము (1200-1290), పద్మనాయకుల కాలము (1337-1399), రెడ్డిరాజుల కాలము (1400-1450), రాయల ప్రాంభ కాలము (1450-1500), రాయల అనంతర కాలము (1500-1550), నవాబుల కాలము (1550-1600), నాయకుల కాలము (1600-1670), అనంతర నాయకుల కాలము (1670-1750), కంపెనీ కాలము (1750-1850), జమీందారుల కాలము (1850 - 1900), ఆధునిక కాలము (1900 తరువాత).

డాక్టర్ ఆరుద్ర అందుకున్న పురస్కారాలు: 1974 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి 'ఉత్తమ విమర్శక', 1985 లో తెలుగు విశ్వ విద్యాలయం వారి ' ఉత్తమ పరిశోధక', 1987లో వీరు వ్రాసిన "గురజాడ గురు పీఠం" గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేటును ఆపై ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 'కళా ప్రపూర్ణ' తో సత్కరించారు. వీరు వ్రాసిన సినీమినీ కబుర్లకు నంది అవార్డు, పెళ్ళిపుస్తకం లోని 'శ్రీరస్తు శుభమస్తు' పాటకు మనస్విని ఆత్రేయ' వారి తొలి పురస్కారం లభించాయి.

పరిశోధకుడు, అనువాదకుడు, డిటెక్టివ్ నవలా రచయిత, సంపాదకుడు, గేయకర్త, గేయనాటకకర్త, వ్యాసకర్త, గడీనుడీకారుడు, ఇంద్రజాలికుడు, విమర్శకుడు, అభ్యుదయ రచయితల సంఘం- అరసం వ్యవస్థాపకుల్లో ఒకరు, చివరగా సినిమా రచయితగా జనహృదయాలను తన కవితల ద్వారా, పాటల ద్వారా దోచుకున్న ఆరుద్రకు చివరి దశలో కంటిచూపు మందగించింది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన 4 జూన్ 1998న పరమపదించారు. ఈ వార్త అంత్యక్రియలు ముగిశాక తెలిసిందంటే అది కూడా ఆయన నిరాడంబరతకు ఓ నిదర్శనమే. తన అంతిమ ఘట్టం అలా నిశ్శబ్దంగా జరిగి పోవాలని ఆయన ఆకాంక్షించారట. వారు మరణించినప్పటికీ తెలుగువారి గుండెల్లో వారి స్థానం పదిలంగానే ఉంటుంది. ఆరుద్ర భార్య రామలక్ష్మి 3 మార్చి 2023న కన్ను మూశారు. చరిత్రనే తిరగదోడే కుహనా మతవాదుల దాడులు, సాహిత్యం లోనూ సమిష్టి ప్రయోజనం కన్నా వ్యక్తిగత ధోరణులు, వాణిజ్య ప్రభావాలు పెంచుతున్న ఈ తరుణంలో ఆరుద్ర జీవిత ప్రస్థానం జిజ్ఞాసులు, చైతన్యగత ప్రాణుల అధ్యయనానికి మార్గదర్శకం. అన్ని అవకాశాలు వుండి కూడా ఉద్యమంతో మమేకం కావాలని పరితపించిన ఆరుద్ర జీవితం, కృషి నేటి తరానికి ఆదర్శ ప్రాయం. ఈ ఏడాది ఆరుద్ర శత జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన సాహిత్యం అధ్యయనాల వారసత్వాలను సంస్కరించుకోవడంతో పాటు అలవర్చుకునే ప్రయత్నం చేసి భావి తరాల వారికి ఆరుద్ర సాహిత్యాన్ని అందించే ప్రయత్నం చేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి.

**- షేక్ అబ్దుల్ హకీం జాని,** తెనాలి. 9949429827





బాలీవుడ్ నటి నేహా మాలిక్ తాజాగా హాట్ ట్రీట్ ఇచ్చారు. రెడ్ కలర్ ఇన్నర్‌వేర్‌లో అందాలు ఆరబోశారు. నేహా అందాలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే నేహా మాలిక్ ఎప్పటికప్పుడు తన హాట్ హాట్ ఫొటోస్ పోస్ట్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటారు. అమ్మడి హాట్ అందాలకు ఫిదా కానీ వారుండరు. ప్రస్తుతం నేహా మాలిక్ చేతిలో సినిమాలు లేకున్నా.. సామాజిక మాధ్యమాలలో ఈ అమ్మడుకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. నేహా పెట్టే ఒక్కో పోస్టుకు లక్షల్లో లైక్స్, కామెంట్స్ వస్తుంటాయి. 'దూప్ మే న చల్' సాంగ్ నేహా మాలిక్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ అయింది. ఇక 'భన్వారి కా జాల్' సినిమాతో ఆమె బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. బాలీవుడ్‌లో జిందారి, సికిందర్ 2, హీర్ అండ్ హీరో, యార్ బెల్లీ వంటి సినిమాల్లో నటించారు. నేహా మాలిక్ 2012లో మోడలింగ్‌ను కెరీర్‌గా ఎంచుకున్నారు. ఢిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నేహా మోడలింగ్‌లో బిజీ అయ్యారు. పలు ఫ్యాషన్ వీక్ షోలలో టాప్ 3లో నిలిచి తన అందాన్ని నిరూపించుకున్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 మార్చి 2025




కొంత మంది హీరోయిన్స్‌కు ఎంత కష్టపడ్డా అదృష్టం కలిసి రాదు. ఇప్పుడు హీరోయిన్ సీరత్‌కపూర్ విషయం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. రన్ రాజా రన్ చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన హీరోయిన్ సీరత్‌కపూర్.. ఆ సినిమాతో మంచి సక్సెస్‌ను సొంతం చేసుకుంది. అయితే ఈ అమ్మడు తర్వాత నటించిన టైగర్, కొలంబస్, రాజుగారిగది 2, ఒక్కక్షణం, టచ్ చేసి చూడు చిత్రాల్లో నటించింది. అయితే మంచి విజయాన్ని దక్కించుకోలేకపోయింది. అయితే కృష్ణ అండ్ హిజ్ లీల, మా వింతగాథ వినుమ సినిమాలపై మంచి ఆశలనే పెట్టుకుంది. అయితే ఇప్పుడు ఈ సినిమాలో థియేటర్స్‌లో విడుదల కావడం లేదు. ఈ రెండు చిత్రాలను ఓటీటీలోనే విడుదల చేయాలని నిర్మాతలు చూస్తున్నారు. మరి ఈ చిత్రాలు ఓటీటీలో ఎలాంటి సక్సెస్‌లను దక్కించుకుంటాయో చూడాలి.



భిన్నమైన పాత్రలు పోషిస్తూ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోన్న కథానాయిక మాళవిక మోహనన్. ప్రస్తుతం ఆమె కథానాయకుడు ప్రభాస్ సరసన పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. గతేడాది 'యుద్ధ్రా' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి.. ఆశించిన మేరకు ఫలితాలు అందుకోలేకపోయిన ఈమె. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో నటించనున్నట్లు సమాచారం. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం కోసం ఓ పెద్ద సంస్థతో చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మాళవిక సన్నిహిత వర్గాలు తెలిపాయి.




కంచె సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది ప్రగ్య జైస్వాల్. వరుణ్ తేజ్ హీరోగా నటించిన కంచె సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది ప్రగ్య జైస్వాల్. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో జన్మించింది ప్రగ్య జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. 2014లో తమిళ–తెలుగు ద్విభాషా చిత్రం 'దేగ'లో అవకాశం లభించింది. ఆ తరవాత 'టిట్టూ ఎంబీఏ' అనే హిందీ చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంటరిచ్చింది. అలా ఒకే సంవత్సరంలో తమిళం, తెలుగుతో పాటు హిందీలో కూడా తెరంగేట్రం చేసింది. 2015 ఆమె తెలుగులో వచ్చిన మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. జైస్వాల్ గతంలో క్రిష్ తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలోని పాత్రకోసం ఆడిషన్ ఇచ్చింది. అయితే, ఆసినిమాలో ఆమెకు పాత్ర లభించలేదు. క్రిష్ తరువాతి చిత్రమైన కంచెలో హీరోయిన్ పాత్ర ఇచ్చాడు. ఇక ఈ అమ్మడు సినిమాలతో కంటే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారింది. ప్రగ్యాజైస్వాల్ జీరో సైజ్ ఫిజిక్‌తో తన స్లిమ్ అండ్ గ్లామర్ లుక్స్‌తో స్మైల్ ఇస్తున్న ఫోటోలకు లక్షల్లో లైక్‌లు, కామెంట్స్ వస్తున్నాయి. . క్లీవేజ్ పార్ట్ తో పాటు నాభి, నడుము కొలతలు చూపిస్తుంటే వాటే బ్యూటీ అంటున్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 7 మార్చి 2025




ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల రిలేషన్‌షిప్స్ బ్రేకప్ వార్తలు ఎక్కువ అయ్యాయి. చాలా మంది పెళ్లి చేసుకొని కొన్నేళ్లు కాపురం చేసిన తర్వాత డివోర్స్ పేరుతో విడిపోతుంటే..మరికొందరు పెళ్లికి ముందు లివింగ్ రిలేషన్‌లో ఉంటున్నారు. మరికొందరు ఇంకాస్త ముందుకెళ్లి డేటింగ్‌లో ఉంటున్నారు.టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నాభాటియా కూడా ఓ బాలీవుడ్ నటుడితో పీకల్లోతు ప్రేమలో ఉంది. తమన్నా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇరవై ఏళ్లు కావస్తోంది. ఈ రెండు దశాబ్దాల కాలంలో స్టార్ హీరోలు, పెద్ద డైరెక్టర్ సినిమాల్లో నటించి మెప్పించింది. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఐటమ్ సాంగ్స్‌తో బిజీగా ఉన్న తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో నిన్నటి వరకు డేటింగ్‌లో ఉంది. మొదట్లో వీళ్ల మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్లుగా చాలా మందికి తెలియలేదు. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో వీళ్లిద్దరి మధ్య క్లోజ్‌నెస్ చూసి అందరూ లవర్స్ అని ప్రచారం చేసారు. అయితే పుకార్లను కొద్ది రోజుల్లోనే నిజం చేసేశారు సెలబ్రిటీ కపుల్ తమన్నా, విజయ్ వర్మ. ఆ తర్వాత పబ్లిక్ ఈవెంట్స్, ఫ్యాషన్ షోలో ర్యాంప్‌పై కలిసి వాక్ చేస్తూ అందర్నీ సర్‌ప్రైజ్ చేశారు. ఇక అవార్డ్స్ ఫంక్షన్‌లో, సెలబ్రిటీల పార్టీల్లో జోడిగానే కనిపించే వారు తమన్నా, విజయ్ వర్మ. అయితే వీళ్లు పీకల్లోతు ప్రేమలో ఉండగానే పెళ్లి ప్రచారం కూడా జరిగింది.



టాలీవుడ్ స్టార్ బ్యూటీ, శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన నటన, అందంతో టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ అమ్మడు. ప్రస్తుతం కోలీవుడ్, హాలీవుడ్‌లో ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇదిలా ఉంటే శృతిహాసన్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అందంతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ డ్రెస్‌లో అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. కాగా, వాటిపై మీరు కూడా ఓలుక్ వేయండి మరి! అందాల ముద్దుగుమ్మ శృతిహాసన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. ఎప్పటికప్పుడు వరస ఫోటో షూట్స్‌తో సందడి చేస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ డ్రెస్‌లో తన అందంతో అందరినీ కట్టిపడేసింది. ఈ బ్యూటీకి బ్లాక్ కలర్ అంటే చాలా ఇష్టం కావచ్చు. ఎందుకంటే ఎప్పుడూ శృతి హాసన్ బ్లాక్ కలర్ డ్రెస్స్‌లోనే కనిపిస్తుంటుంది. తాజాగా మరోసారి బ్లాక్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు బాణాలు విసిరింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగులో సలార్ మూవీతో హిట్ అందుకున్న ఈముద్దుగుమ్మ ప్రస్తుతం మంచి జోష్‌లో ఉంది. ఏకంగా నాలుగు సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. నటనతో నేకాకుండా, స్పెషల్ క్యారెక్టర్స్, సింగ్ ఇలా ఏ ఆఫర్ వచ్చినా వదలకుండా, ఫుల్ బిజీ అయిపోతుంది ఈ చిన్నది. ఇక ఈ అమ్మడు ప్రస్తుతం తెలుగులో ఒక సినిమా చేస్తుండగా, తమిళంలో మూడు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.



కొన్నాళ్ల కిందట వరకు టాలీవుడ్ లో వరుస సినిమాలతో దూసుకెళ్లిన రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం బాలీవుడ్ కు వెళ్లిపోయింది. అక్కడ వరుస అవకాశాలు అందుకుంటున్న రకుల్ ఆ స్థాయిలో హిట్లు మాత్రం అందుకోలేకపోతుంది. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే రకుల్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన కొత్త ఫోటోలను అప్‌లోడ్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉండే రకుల్ తాజాగా నెట్టింట కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో రకుల్ వన్ పీస్ షైనింగ్ డ్రెస్ వేసుకుని రకరకాల పోజులతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపింది. నెటిజన్లు ప్రస్తుతం ఆ ఫోటోలకు లైకుల వర్షం కురిపిస్తున్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaffa.com





బాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో సినిమాలు చేస్తూ విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకుంది భూమి పెడ్నకర్. ఓవైపు గ్లామర్ పాత్రలు పోషిస్తూనే మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలు చేస్తోందీ అందాల తార. దమ్ లగా కే హైసా, టాయిలెట్: ఏక్ ప్రేమ్‌కథ, శుభ్‌మంగళ్ సావధాన్, సాంచారియా, సాండ్ కీ ఆంఖ్, బాలా, పతీ పత్నీ ఔర్ ఓ, దుర్గామతి, బదాయి హెూ, రక్షాబంధన్ వంటి హిట్ సినిమాలు భూమి ఖాతాలో ఉన్నాయి. సినిమాల్లో తప్ప బయటి విషయాల్లో పెద్దగా ఆసక్తి చూపని ఆమె ఎప్పుడూ పెద్దగా వివాదాల్లో నిలిచింది లేదు. భూమిపెడ్నేకర్ ప్రస్తుతం ఈమె ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పర్పుల్ కలర్ డ్రస్‌లో కుర్రకారుని కవ్విస్తోంది. నడుము అందాలతో మతి పోగొడుతున్న భూమి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫొటోలను అపలోడ్ చేసి వైరల్ అవుతుంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com

శుక్రవారం 7 మార్చి 2025



శృతి బన్నాట్టి

సూర్య చిత్ర



అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బ్యూటీ తన అందం, నటనతో ఎంతో మంది మదిని దోచేసింది. ఏమాయ చేశావే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత అక్కినేని నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకోవడం, పెళ్లైన నాలుగు సంవత్సరాలకే వీరిద్దరు డివోర్స్ తీసుకుని విడిపోయారు. ఇక విడాకుల తర్వాత సమంత జీవితంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మయోసైటీస్ వ్యాధి బారిన పడిన ఈముద్దుగ్గుమ, చాలా రోజుల పాటు ఆసమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. దీంతో శారీరకంగా, మానసికంగా ఈ బ్యూటీ చాలా కుంగిపోయింది. అంతే కాకుండా మయోసైటీస్ సమస్య వలన కొన్ని రోజుల పాటు సినిమాలకు కూడా బ్రేక్ ఇచ్చింది ఈ బ్యూటీ. సినిమాలకు బ్రేక్ ఇచ్చి పూర్తిగా ఆరోగ్యంపై కేర్ తీసుకుంది. తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. అయితే ఈ బ్యూటీ ఎక్కువగా బాలీవుడ్, హాలీవుడ్ వైపే ఇంట్రెస్ట్ చూపిస్తుండటంతో తెలుగు అభిమానులు కాస్త నిరశా వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ మధ్య కాలంలో సమంత తెలుగులో మంచి అవకాశాలు వస్తే చేయడానికి రెడీ అని చెప్పడంతో, సమంత మళ్లీ టాలీవుడ్‌లోకి వస్తుందంటూ తన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక డివోర్స్ తర్వాత సమంత చాలా సీరియస్ లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది. కానీ చాలా రోజుల తర్వాత సామ్, నవ్వుతూ చీరలో అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సమంత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 15 సంవత్సరాలు అవ్వడంతో తనకు బిహైండ్ వుడ్స్ అవార్డ్ అందజేశారు.

సూర్య చిత్ర
శుక్రవారం 7 మార్చి 2025









సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com




నభానటేష్